ఆజాద్ హైదరాబాద్

మరో జలియన్ వాలాబాగ్ గుండ్రాంపల్లి

- రజాకార్ల దాష్టీకానికి గురైన గ్రామం
- నాడు 30మంది యువకులను బావిలో సజీవ సమాధి
- నేడు పారిశ్రామికంగా అభివృద్ధిపథంలో..

చిట్యాల: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సమయంలో నిజాం నవాబుతో పాటు రజాకార్లు దాష్టీకానికి గురైన గ్రామం చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి. ఈ గ్రామంలో రజాకార్లు కొనసాగించిన ఆగడాలు అన్నీఇన్నీ కావు. సుమారుగా నూట యాభై మందిపైగా పోరాటయోధుల ప్రాణాలను రజాకార్లు బలిగొన్నారు. దీంతో గుండ్రాంపల్లి గ్రామం మరో జలియన్ వాలాబాగ్‌లా మారి చరిత్ర పుటల్లోకి ఎక్కింది. తెలంగాణ రైతాంగ పోరాట సమయంలో ఇప్పుడున్న నాగారం మండలం వర్థమానకోట చెందిన సయ్యద్ మక్బూల్ అనే వ్యక్తి చిట్యాల మండలం ఏపూరు గ్రామంలో ఓ భూస్వామి వద్ద పనిలో చేరి నిజాం నవాబు అండతో తయారైన రజాకార్ల సైన్యంలో చేరి తన అరాచకాలను గుండ్రాంపల్లి గ్రామ కేంద్రంగా కొనసాగించాడు. మక్బూల్ అరాచాకాలకు వ్యతిరేకంగా కొండవీటి గురున్నాథరెడ్డి, కొండవీటి జగన్మోహన్‌రెడ్డి, గుత్తా సీతారాంరెడ్డి ఆధ్వర్యంలో మరోవైపు గుండ్రాంపల్లి కేంద్రంగానే నాటి తెలంగాణ సాయుధ పోరాటాన్ని కొనసాగించారు. దీనిని సహించని మక్బూల్ తిరుగుబాటుదారులైన 30 మంది యువకులను పట్టుకొని ఎడ్ల బండికి కట్టిపడేసి గుండ్రాంపల్లి నడిబొడ్డున గల (నేడు ఏపూరు గ్రామానికి వెళ్లే దారిలోని కూడలి) బావిలో పడేసి సజీవ సమాధి చేశాడు. వీరే కాగా మరో వంద మందికిపైగా వివిధ సందర్భాల్లో ఈ ప్రాంతంలో జరిగిన రజాకార్ల దాడుల్లో అమరులయ్యారు. కొండవీటి గురున్నాథరెడ్డి నాయకత్వంలో సాయుధ దళాలు రెండోసారి జరిపిన దాడిలో మక్బూల్ చేయి విరిగినప్పటికీ ప్రాణాలతో తప్పించుకున్నాడు. అనంతరం గ్రామంలో సీపీఐ ఆధ్వర్యంలో 1992 జూన్ 4న అమరవీరుల స్మారక స్థూపాన్ని నిర్మించారు. అప్పటి నుంచి భారతదేశంలో హైదరాబాద్ సంస్థానం విలీనమైన రోజు సెప్టెంబర్ 17న ఏటా గుండ్రాంపల్లి స్మారక స్థూపం వద్ద అమరులను స్మరించుకుంటూ వారి త్యాగాలను గుర్తు చేసుకుంటున్నారు.


గుండ్రాంపల్లి గ్రామ వ్యూ

మారిన గ్రామ ముఖచిత్రం..

నాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి కేంద్రంగా ఉన్న గుండ్రాంపల్లి కుగ్రామం నేడు సుమారుగా 3,600పైగా జనాభా ఉండగా జెడ్పీహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం, అంగన్‌వాడీ కేంద్రాలను కలిగి ఉంది. అంతేకాకుండా ఈ గ్రామ పరిధిలో పలు రకాల పరిశ్రమల ఏర్పాటై పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతోంది. దీంతో పాటు వివిధ వ్యవసాయ పంటలు పండుతున్నాయి. ఈ గ్రామం మీదుగా జాతీయ రహదారి–65 వెళ్తుండడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఊపందుకొని ఎంతోమందికి ఉపాధి అవకాశాలను కల్పిస్తోంది.

తెలంగాణ ఉద్యమంలోనూ ప్రత్యేక స్థానం..

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో సైతం గుండ్రాంపల్లి గ్రామస్తులు కీలక పాత్ర పోషించారు. ఈ గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, పీడీ కేసులను ఎదురుకున్న డాక్టర్ చెరుకు సుధాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో పలువురు ఉద్యమంలో పాల్గొన్నారు. 2017లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా సైతం ఈ గ్రామాన్ని సందర్శించి అమరుల కుటుంబాలను సన్మానించారు. అలాగే ఐదేళ్లుగా హైదరా బాద్‌లో బీజేపీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17న నిర్వహిస్తున్న తెలంగాణ విమోచన ఉత్సవాల్లో నాడు గుండ్రాంపల్లిలో జరిగిన ఘటనలను ప్రదర్శిస్తూ వస్తున్నారు. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన గుండ్రాంపల్లి గ్రామ చరిత్రను ఇటీవ ల యాట సత్యనారాయణ దర్శకత్వం వహించిన 'రజాకా ర్' చిత్రంలో సైతం చూపించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉయభ కమ్యూనిస్టు పార్టీలు తెలంగాణ రైతాంగ పోరాట వార్షికో త్సవాలను ఏటా గుండ్రాంపల్లిలోని అమరవీరు స్మా రక స్థూపం వద్ద ప్రారంభించడం ఆనవాయితీగా మారింది.


బీజేపీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవంలో ప్రదర్శించిన గుండ్రాంపల్లి బావి(ఫైల్)

క్లుప్తంగా

మృతుడి కుటుంబానికి మంత్రి పరామర్శ


నివాళులర్పిస్తున్న మంత్రి కోమటిరెడ్డి

నార్కట్‌పల్లి : మండలంలోని దాసరిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఊషయ్య, నాయకుడు పాలగోని నాగరాజు కుటుంబ సభ్యురాలు బుచ్చమ్మ ఇటీవల మృతిచెందింది. సోమవారం హైదరాబాద్ నుంచి నల్లగొండకు వెళ్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతి తెలిపారు. ఆయన వెంట నాయకులు బండా సాగర్‌రెడ్డి, వడ్డె భూపాల్‌రెడ్డి, రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, లగోని సైదులు, శ్రీనివా స్‌రెడ్డి, సూర అశోక్, శ్రీనివాస్ ఉన్నారు.

యువజన నాయకుడికి ఎమ్మెల్యే అభినందన

మునుగోడు: వినాయక నవరాత్రి ఉత్సవాలకు భారీగా చందాలు చెల్లించి భక్తిని చాటుకున్న మునుగోడుకు చెందిన యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బీసం విజయ్‌కుమార్ యాదవ్‌ను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అభినందించారు. బీసం విజయ్‌కుమార్ గ్రంథాలయ వీధిలో గరుడ యువసేనా ఉత్సవ సమితికి రూ.70వేలు, అదే విధంగా మార్కండేయ దేవాలయం, లక్ష్మీదేవిగూడెం తదితర ప్రాంతాల్లోని గణేశ్ ఉత్సవ సమితులకు రూ.10వేల చొప్పున మొత్తం రూ.1.15లు చెల్లించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సోమవారం గ్రంథాలవీధిలో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద పూజలు నిర్వహించి విజయ్‌కుమార్‌ను అభినందించారు.

మాజీ సర్పంచ్ మృతి


జానయ్య(ఫైల్)

కట్టంగూర్ : కట్టంగూర్‌కు చెందిన మాజీ సర్పంచ్ యర్కల జానయ్యగౌడ్ (77) సోమవారం అనారోగ్యంతో మృతిచెందాడు. 1995–2001 సంవత్సరాల కాలంలో సర్పంచ్‌గా పనిచేశారు. పోలీస్‌స్టేషన్ భవన నిర్మాణానికి స్థలాన్ని దానం చేశారు. ఆయన హయాంలోనే పంచాయతీ, ఎమ్మార్సీ భవనాలు నిర్మించారు. జానయ్య మృతదేహంపై కట్టంగూర్ పెద్దగౌడ్ కొంపెల్లి యాదయ్యగౌడ్, గౌడ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రిటైర్డు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా రామలింగం


రామలింగయ్య

నకిరేకల్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం నకిరేకల్ అధ్యక్షుడిగా వంటల రామలింగం ఎన్నికయ్యారు. ఆ సంఘం సభ్యులు సోమవారం స్థానికంగా సమావేశమై ఉపాధ్యక్షుడిగా ఉన్న రామలింగంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో ఆ సంఘం మాజీ అధ్యక్షుడు తోనుపూనురి క్రిష్ణమూర్తి, కార్యదర్శి కందుల సోమయ్య, ప్రతినిధులు భిక్షంరెడ్డి, పోతుల వెంకటనారయణ, వీరమల్ల రవీందర్, పలస రామలింగయ్య, సత్యనాయణ పాల్గొన్నారు.

అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలి


నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

కట్టంగూర్ : అమరుల స్ఫూర్తితో ఉద్యమించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని చెర్వుఅన్నారం గ్రామ అమరవీరులు పసునూరి వెంకట్‌రెడ్డి, ముసుగు వెంకట్‌రెడ్డి స్థూపాల వద్ద ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు చిలుముల రామస్వామి, కక్కిరేణి రామస్వామి, గడగోజు రవీంద్రాచారి, చిలుముల హేమంతయ్య, కృష్ణయ్య, వెంకన్న పాల్గొన్నారు.

గంగ ఒడికి గణనాథుడు

నవరాత్రులు పూజలందుకున్న గణనాథులు గంగ ఒడికి చేరారు. నల్లగొండ, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాల్లో సోమవారం నిర్వహించిన గణేశ్ శోభాయాత్ర శోభాయమానంగా కొనసాగింది. జిల్లా కేంద్రం పాతబస్తీలోని 1వ నంబర్ విగ్రహం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేసి శోభాయాత్రను ప్రారంభించారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

– సాక్షి, నెట్‌వర్క్



గణేశుడితో యువతి, వల్లభరావు చెరువులో గణేశ్ నిమజ్జనం


నల్లగొండ : గణేశ్ శోభాయాత్ర సందర్భంగా పెద్ద గడియారం సెంటర్‌లో భక్తుల కోలాహలం


నల్లగొండ : శ్రీనగర్‌కాలనీలో గణేశ్ శోభాయాత్రను ప్రారంభిస్తున్న, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి దంపతులు


నల్లగొండ : రాక్ హిల్స్‌కాలనీలో గణేశ్ శోభాయాత్ర


నల్లగొండ : శ్రీనగర్‌కాలనీలో భారీ విగ్రహం శోభాయాత్ర


నల్లగొండ సాయిశ్రీ కాలనీలో గణేశ్ శోభాయాత్ర


మునుగోడు : గణేశ్ శోభాయాత్రలో నృత్యాలు చేస్తున్న మహిళలు


నల్లగొండ : స్వర్ణప్యాలెస్ వద్ద గణేశ్ శోభాయాత్ర


కట్టంగూర్‌లో నృత్యం చేస్తున్న మహిళలు


బీజేపీ కార్యాలయంలో వినాయకుడికి పూజలు చేస్తున్న నాయకులు


నల్లగొండ నందీశ్వర కాలనీలో..


నల్లగొండ : శివాజీనగర్‌లో నిర్వహించిన శోభాయాత్రలో పాల్గొని డోలు వాయిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి


నల్లగొండ : నృత్యం చేస్తున్న రామ్‌టెక్ అపార్టుమెంట్ భక్తులు


నల్లగొండ : రాక్ హిల్స్‌కాలనీలో గణేశ్ శోభాయాత్ర


నకిరేకల్ : చౌదరి మండలి ఆధ్వర్యంలో గణేశ్ శోభాయాత్ర


చిట్యాల మండలం ఏపూర్‌లో..


నల్లగొండ : శోభాయాత్రలో కొడుకును ఎత్తుకుని నృత్యం చేస్తున్న తండ్రి


నల్లగొండ : గణనాథులతో చిన్నారులు


శాలిగౌరారం : మార్కెట్‌కాలనీలో శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు


కేతేపల్లిలో కోలాటం వేస్తున్న మహిళలు


భారీ విగ్రహాన్ని క్రేన్‌తో ఎత్తుతున్న భక్తులు


తిప్పర్తిలో కోలాటం ఆడుతున్న మహిళలు


నల్లగొండ: పాతబస్తీలో భక్తుల కోలాటం


నల్లగొండలోని కంచర్ల టవర్స్ అపార్ట్‌మెంట్‌లో..

సాయుధ పోరాట యోధుడికి నివాళి

కేతేపల్లి: తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా సోమవారం సీపీఎం మండలశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, చెర్కుపల్లి మాజీ సర్పంచ్ గార్లపాటి రాంరెడ్డికి కేతేపల్లిలో ఘనంగా నివాళులర్పించారు. స్థానిక పార్టీ కార్యాయలంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఆయన సతీమణి సుగుణమ్మకు శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు బొజ్జ చినవెంకులు, లూర్థుమారయ్య, ఎల్.రాజు, కోట లింగయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.


రాంరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

సీజేఎల్‌ఎంలకు పింఛన్ వర్తింపజేయాలి

నార్కట్‌పల్లి : ఉద్యోగ విరమణ పొందిన కాంట్రాక్ట్ జూనియర్ లైన్‌మెన్‌లకు పింఛన్ వర్తింపజేయాలని విలేజ్ ఎలక్ట్రిసిటీ వర్కర్ (వీఈడబ్ల్యూ)ల సంఘం ఉమ్మడి జిల్లా నాయకులు మొద్దు గోపాల్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, లక్ష్మయ్య, హోసేన్ , శ్రీనివాస్‌రావు కోరారు. సోమవారం వారు నార్కట్‌పల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 1987 నుంచి చాలా తక్కువ వేతనంతో కొన్నేళ్లు గ్రామాల్లో పనిచేశామని వివరించారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా సీజేఎల్‌ఎంలకు పెన్షన్ వర్తించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

పేదలకు అండగా.. ఎర్రజెండా

నల్లగొండ టౌన్: పేదలకు అండగా ఎర్రజెండా ఉంటుందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సయ్యద్ హాషం అన్నారు. పట్టణంలోని 8వ వార్డు చైతన్యనగర్‌లో ఏర్పాటు చేసిన పార్టీ మహాసభలో ఆయన మాట్లాడారు. కేంద్రం ప్రభుత్వం ప్రజా ఆస్తులను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతోందని ఆరోపించారు. ప్రైవేటీకరణ విధానాలను వ్యతిరేకిస్తూ పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇల్లు లేని పేదలకు స్థలాలు, రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం సీతారాం ఏచూరి, అనంతరామశర్మకు సంతాపం ప్రకటించారు. సమావేశంలో నాయకులు దండెంపల్లి సత్తయ్య, ఎస్.కె మహబూబ్ అలీ, మారగోని నగేష్ ,బిరుదొజు రామాచారి, చింతల శోభన్, ఉంగరాల సైదులు, యాదయ్య,సత్తయ్య,శివ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న హాషం